మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల/నారాయణపేట

## కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన ఎమ్మెల్యే



కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించిన అభ్యర్థులను సన్మానించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 05 ప్రభాతవార్త :** గట్టు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం రాత్రి విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో గట్టు మండలంలోని విద్యార్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం జరిగింది. గట్టు మండల కేంద్రానికి చెందిన బోయ రామాంజనేయులు, కుర్వ మల్లేష్, బోయ సిరాంజనేయులు, బంగారు రాజ్‌కుమార్, ఆలూరు సత్యంలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన గట్టు మండలం ఆసియా ఖండంలోని అక్షరాస్యతలో చిట్టచివరి ప్రాంతంగా గుర్తింపు పొందింది. నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో గట్టు మండలంలోని విద్యా వ్యవస్థ అభివృద్ధి జరిగింది. దీంతో ప్రాంతంలోని విద్యార్థులు మంచిగా చదువుకొని ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్షలో కానిస్టేబుల్, ఉపాధ్యాయుల ఉద్యోగాలలో దాదాపుగా గట్టు మండల యువతీ, యువకులు ఎక్కువ శాతం ఉద్యోగాలను సాధించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, వైస్ ఎంపిపి సుమతి, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్‌దొడ్డి వెంకటరాములు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, బజారి, రాము, వెంకటన్నగౌడ్, రామకృష్ణనాయుడు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు..

**జర్నలిస్ట్ కాలనీలలో అన్ని వసతులు కల్పిస్తాం**

**173 మందికి ఇండ్ల పట్టాలు,లబ్ధిదారులకు...109 మందికి**

**రూ.లక్ష చొప్పున బీసీ బంధు పంపిణీ చేసిన మంత్రి.నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 5,ప్రభాతవార్త :** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందించడం తోపాటు,జర్నలిస్ట్ కాలనీలలో అన్ని వసతులు కల్పిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80 మంది జర్నలిస్ట్‌లకు,మెంటపల్లి 55,పెద్దగూడెం 38మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు,వనపర్తి పట్టాణానికి చెందిన 109 మందికి రూ.లక్ష చొప్పున బీసీ బంధు చెక్కులను అబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే జర్నలిస్ట్ లకు అండగా ప్రభుత్వం ఉంటుందని,విలువైప పాట్లను లే అవుట్ చేసి అందిస్తున్నామన్నారు.బడుగుల అభ్యున్నతికి బీసీ బంధు అని,ప్రభుత్వ సహకారంతో ప్రజలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. బలహీనవర్గాల ప్రజలు,వృత్తి కార్మికులు ఆ యా వృత్తులలో నిలదొక్కుకునేందుకే ఆర్థి కంగా చేయూతనందించడం జరిగిందన్నారు. గొల్ల,కుర్మలకు గొర్రెలు, మత్స్యకార్మికులకు ఉచిత చేపపిల్లలు అందించి వారు బల పడేందుకు దోహదం చేస్తున్నామన్నారు. వృత్తులు నిలబడి,బలపడితేనే సమాజం బలంగా ఉంటుందన్నారు.అర్హులైన ప్రజలకు,జర్న లిస్టలకు భవిష్యత్‌లో గృహలక్ష్మి పథకాన్ని అందిస్తామని తెలిపారు.



మంత్రి.నిరంజన్ రెడ్డిని సన్మానిస్తున్న జర్నలిస్టులు



జర్నలిస్ట్‌లకు ఇండ్ల పట్టాలు పంపిణి చేస్తున్న మంత్రి

## అభివృద్ధి దిశగా పల్లెలు:ఎమ్మెల్యే బీరం

**కొల్లాపూర్,అక్టోబరు 05 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు సీఎం కెసిఆర్ కొల్లాపూర్ సభలో ప్రకటించిన అభివృద్ధి నిధుల మంజూరు కొనసాగుతుందని త్వరలోనే ప్రతి పల్లెకు 15 లక్షల రూపాయలు విడుదల అవుతాయని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో 20 లక్షల నిధుల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని, పల్లె ప్రగతి ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమని భావించి పల్లెలను అభివృద్ధి దిశగా పయనించేలా కృషి చేస్తున్నారని అన్నారు. పల్లెల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజల పాల్గొన్నారు.



నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమిపూజ చేసిన దృశ్యం

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...

**-ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 05 ప్రభాతవార్త:** మత్స్యకారుల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి అన్నారు. బిజినపల్లి మండలంలోని మంగనూర్ చెరువులో తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ అందించిన చేప పిల్లలను గురువారం డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్ధనరెడ్డి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని కులాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో బడ్జెట్‌లో కోట్ల రూ॥లు కేటాయించి నూతన పథకాలను చేపట్టి దిగ్విజయంగా అమ లు పరుస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లలా తెలంగాణ ప్రభుత్వం పాలిస్తుందని, సీఎం కేసీఆర్ సారథ్యంలో అనేక పథకాలతో సబ్బం డ వర్గాలకు భరోసానిస్తుందన్నారు. మన పథకాలు దేశానికి ఆదర్శవంతమైనవన్నారు. కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకలు తదితరులు ఉన్నారు.




చెరువులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

## మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**శ్రీరంగాపురం మండలం,అక్టోబర్ 5,ప్రభాత వార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి రాజన్ రెడ్డి గురువారం మండల కేంద్రంతోపాటు మండలంలోని కంబలాపురం,తాటిపాముల గ్రామాలలో వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనులు,ప్రారంభోత్స వాలు చేయండ జరిగినది.మండల కేంద్రంలోని కామన్ హాల్,సగర కమ్యూనిటీ భవనం,వాల్మీకి కమ్యూనిటీ భవనం, ప్రైమరీ హెల్త్ సెంటర్,రెండు యాదవ కమ్యూనిటీ భవనాలు,పేదలకు ఇళ్ల స్థలాల పట్టా పంపిణీ, మొదటి అంతస్తు ఉర్దూ మీడియం పాఠశాల,ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో అంగన్వాడి భవనం ప్రారంభోత్స వం,గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం మండల పరిధిలోని కంబాలపురం గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ శంకుస్థాపన, మహిళా సమైక్య భవనం ప్రారంభోత్స వం,కంబాలపురం నుండి తాటిపాముల వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన తాటిపాలముల గ్రామంలో అంగన్వాడి సెంటర్,గ్రామ పంచాయతీ భవనం, వాల్మీకి కమ్యూనిటీ భవనం,గంగమ్మ దేవాలయం,ముదిరాజ్ కమ్యూనిటీ భవనాలకు ప్రారంభోత్స వం,తాటిపాముల నుండి తాటిపాముల తాండ వరకు రోడ్డు,వెటర్నరీ భవనం,వైకుంఠధామం శంకుస్థాపన తదితర పనులను మంత్రి చేతుల మీరు మీదుగా ప్రారంభోత్స వాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.గాయత్రీ పృథ్వీరాజ్,సర్పంచులు వినిలరాణి కురుమయ్య,మంజుల రాజ వర్ధన్ రెడ్డి,సత్యనారాయణ యాదవ్,ఆంజనేయులు నాయుడు,నిర్మల రాధాకృష్ణ,సునీత,వెంకటేశ్వర రెడ్డి,వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు జగన్నాథం నాయుడు.ఎంపీటీసీలు నాగమణి పర్వతాలు,పార్వతమ్మ వెంకటయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి,గ్రామ అధ్యక్షులు మహేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఆరిఫ్,శ్రీరంగాపురం ఉప సర్పంచ్ చీర్ల శివసాగర్,బిఆర్ఎస్ టౌన్ యూత్ అధ్యక్షులు గుంటి వెంకటేష్ సాగర్,బిఆర్ఎస్ నాయకులు నరేష్ నాయుడు,గొడుగు సత్యనారాయణ,జలీల్,బొల్లెద్దుల ఆంజనేయులు,యండి. నుస్రత్,గుంటి కృష్ణయ్య,ఎండి సిరాజుద్దీన్,ఫోటో స్టూడియో ఖాజా వివిధ కమ్యూనిటీ సంఘాల అధ్యక్షులు,సభ్యులు ,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎక్సైజ్ టార్గెట్..!

- రెండో వారంలో ఎన్నికల నోటిఫికేషన్..?
- ఎన్నికలకు ముందు మస్తు అమ్మాలె..
- రూ.కోటి వరకు ఎంతైనా స్టాక్ ముందస్తుగా ఇచ్చేందుకు ఓకే
- స్టాక్ నిల్వ చేసుకునేందుకు పర్మిషన్..
- సర్కిళ్ల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన



**సర్కారుకు ఆదాయం తెచ్చిపెట్టే శాఖల్లో ఎక్సైజ్ శాఖ టాప్‌లో ఉంటుంది. ప్రభుత్వాన్ని పోషించే శాఖల్లో ప్రధానమైనది. అయితే అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ముందస్తుగానే స్టాక్ నిల్వ చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులు దుకాణాదారులకు సూచిస్తున్నారు. ఈమేరకు ఈవారంలోనే ఎలక్షన్ కోడ్ వస్తుందని, అందుకే స్టాక్ ఎంతైనా ఇచ్చేందుకు అనుమతి ఇస్తూ స్టాక్ నిల్వ చేసుకోవడానికి కూడా అనుమతి ఇస్తామని అధికారులు దుకాణాదారులకు చెబుతున్నట్లు సమాచారం.**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:** ఒక్కసారి ఎలక్షన్ కోడ్ వస్తే కోటా మరియు గతంలో ఆయా దుకాణాల్లో జరిపిన సేల్స్ ఆధారంగా స్టాక్ అధికంగా ఇస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే ఎలక్షన్ కోడ్ వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా మద్యం డంప్ చేసుకోవడానికి కూడా అనుమతులు ఇవ్వనున్నట్లు సమాచారం. స్టాక్ పెట్టుకోవడానికి ఇబ్బందులు లేకుండా కొత్త షట్టర్లలో లేదా గోదాంలో నిల్వ చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే ఇటీవలే ఎక్సైజ్ సర్కిళ్లలో సీఐలు, ఎస్సైలు వారి పరిధిలోని మద్యం దుకాణ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు చర్చించినట్లు సమాచారం. రూ.కోటి అంతకు మించి ఒక్కో దుకాణానికి స్టాక్ ఇచ్చేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఏదిఏమైనా ఎన్నికల నేపథ్యంలో మద్యం ఏరులై పారడం మాత్రం ఖాయంగా కనిస్తున్నది.

ఇదిలా ఉండగా మండలాల వైన్స్ దుకాణాల్లో ఎమ్మార్పీ ధర కంటే రూ.5,10 వరకు ఎక్కువగా అమ్ముతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రాల్లో రెండు వైన్ షాపులు ఉన్న వద్ద సిండికేట్ అయి ఈ దందాకు తెరలేపుతారు. అంతా పక్కగా..ప్రణాళికతో ఏడాది ప్యాకేజీ సెట్ చేస్తారు. ఎక్సైజ్ అధికారులకు మాముళ్ల అందుతాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర బృందం అధికారులు తనిఖీలు చేసినప్పుడు బయట పడదా అంటే తూ తూ మంత్రంగానే తనిఖీలు జరుగుతాయని బాహాటంగానే చెబుతుండడం గమనార్హం.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో మద్యం దందా చక్కగా చిక్కగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ కాదు..తక్కువ అమ్మినా నిబంధనలకు విరుద్ధం. అయినా ఇవేవి తమకు పట్టవంటూ వ్యాపారులు యథేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం నాలుగు డివిజన్లు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్,వనపర్తి,గద్వాల ఉన్నాయి. జడ్చర్ల, కోస్గి, మహబూబ్‌నగర్, నారాయణపేట, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, తెలకపల్లి, ఆత్మకూరు, కొత్తకోట, వనపర్తి, అలంపూర్, గద్వాల కలిపి 14 సర్కిళ్లన్నాయి. అక్కడక్కడ ముఖ్యంగా మండలాల్లో అధిక రేట్లకు షరా మాములే అంటున్నారు మందుబాబులు.

**బెల్టు దందా..**

ఎక్సైజ్, పోలీస శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్టు షాపుల నిర్వాహకులు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధిక ధరలకు, వేలాపాలా లేకుండా మద్యం విక్రయిస్తుండడంతో పల్లెలు మద్యం మత్తులో తూగుతున్నాయి. గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ దుకాణాలు నడుస్తున్నప్పటికీ అడ్డుకోవాల్సి న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకుతుందంటే ఏ స్థాయిలో మద్యం దందా కొనసాగుతుందో ఇట్టే తెలుస్తున్నది. కొన్ని రకాల బ్రాండ్ల మద్యం దుకాణల్లో విక్రయించరు. కానీ బెల్టు షాపుల్లో మాత్రం సదరు బ్రాండ్లు అందుబాటులో ఉంటాయి. కానీ రేట్ ఎక్కువగా ఉంటుంది. ప్రణాళిక ప్రకారమే అధిక సేల్స్ ఉన్న కొన్ని రకాల బ్రాండ్లు కేవలం బెల్టు దుకాణాల్లో మాత్రమే దొరుకుతాయి. అలా కొన్ని ప్రాంతాల్లో సిండికేట్ అయి విక్రయాలు జరుపుతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు.

**కల్తీ మద్యంపై ఉక్కుపాదం..**

ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా సరే కల్తీ మద్యం విక్రయాలు జరిపినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. ఈమేరకు పలు సందర్భాల్లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల మద్యం విక్రయించినా, కల్తీ మద్యం అమ్మినా చాలా సీరియస్ యాక్షన్ తీసుకుంటామని ఇటీవలే మహబూబ్‌నగర్‌లో ఎక్సైజ్ శాఖ కార్యాలయ ప్రారంభత్స వంలో భాగంగా మంత్రి వివరించారు. ఈమేరకు అధికారులు కూడా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి గస్తీ నిర్వహించి, దాడులు చేసి అక్రమ నిల్వలను, ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపనున్నట్లు చెబుతున్నారు.

## వచ్చే ఏడాది మన్యంకొండ రోప్‌వే సిద్ధం..!

**50 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ స్థాయిలో రోప్‌వే నిర్మాణం**

**రాష్ట్ర ఎక్సైజ్-శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 05 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ దేవస్థానం కొండపైకి వెళ్లేందుకు 50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోప్‌వే పనులకు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన్నెంకొంలో రోప్‌వేతో పాటు, అన్నదాన సత్రం, పార్కు, కళ్యాణ కట్ట తదితర పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రసాద్ పథకం కింద పంపించడం జరిగిందని, అయితే కేంద్రం నుండి అనుమతి రాకపోవడం కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర నిధుల నుండి 50 కోట్ల రూపాయలు మంజూరు చేసి తక్షణమే రోప్‌వే పనులను చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు 50 కోట్ల రూపాయలతో మన్యంకొండలో అంతర్జాతీయ స్థాయిలో రోప్‌వేను నిర్మిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి రోప్‌వే అని, పొడవైన రోప్‌వే కూడా మన్నెంకొండ రోప్‌వే నిలుస్తుందని తెలిపారు. రోప్‌వేతో పాటు, అన్నదాన సత్రం, క్లాక్‌రూమ్స్, ప్రసాదం కౌంటర్లు, కళ్యాణకట్ట తదితర నిర్మాణాలను చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. రోప్‌వేను కలకత్తా నుండి రోప్‌వే కన్ వేయర్స్ కంపెనీ రచన ముఖర్జీ టెండర్ వేయడం జరిగిందని, జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో రోప్‌వే నిర్మాణాన్ని చేస్తున్నారని తెలిపారు. సంవత్సర కాలంలో మన్నెంకొండ రోప్‌వేను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వచ్చే సంవత్సరం నాటికి రోప్‌వే పూర్తవుతుందని దీనిద్వారా కొండపైకి కాలినడకన వెళ్లలేని ముసలివారు పిల్లలకు సౌకర్యంగా ఉంటుందని,అంతేకాక కొండపై రోప్‌వే దిగిన వెంటనే దేవుడి వద్దకు లిఫ్ట్ ద్వారా వెళ్లే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మన్నెంకొండ దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, తిరుపతికి వెళ్లలేనివారు మన్నెంకొండకు వస్తారని, తీరితే తిరుపతి తీరకుంటే మన్నెంకొండ అనే నానుడి చరిత్రలోనే ఉందని, అంతేకాక తిరుపతికి, మన్యంకొండకు ఎంతో సారూప్యత ఉందని, మునులకొండ కాలక్రమేణా మారి మన్యంకొండగా అయిందని అన్నారు. మన్యకొండను పర్యాటకంగా అభివృద్ధి చేయడమే కాకుండా ఆధ్యాత్మికంగా కూడా అభివృద్ధి చేస్తామని, ఇక్కడే బడ్జెట్ హోటల్, ఇతర నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, పర్యాటకశాఖ ఎండి మనోహర్, రోప్‌వే నిర్మాణ సంస్థ డైరెక్టర్ రచన ముఖర్జీ, సిఈ వెంకటరమణ, మండల పరిషత్ అధ్యక్షురాలు సుధాశ్రీ, వైస్ ఎంపిపి అనిత, మన్నెంకొండ దేవస్థానం ఛైర్మన్ అళహరి మధుసూదన్‌శర్మ, దేవస్థానం డైరెక్టర్లు, డిఈ పరుషవేది పాల్గొన్నారు.



రోప్‌వే పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## బాలానగర్ మండలంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన..!

**పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే :సూరారం ఉడిత్యాల బ్రిడ్జి ప్రారంభం**

**బాలానగర్,అక్టోబరు 05 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నామని, అభివృద్ధి చేసే తమ ప్రభుత్వాన్ని ఆదరించాల్సి న బాధ్యత ప్రజలకే ఉంటుందని జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఈ మేరకు బాలానగర్ మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు.మండలంలోని బోడజానంపేట బిటిరోడ్డు, జిపి భవనం, లైబ్రరీ, డంపింగ్ యార్డు, గ్రామ క్రీడా మైదానం, సిసి రోడ్ల ప్రారంభోత్సవం, ఎస్సీ, బిసి కమ్యూనిటీ హాల్స్ కోసం పునాది వేశారు. అలాగే బాలానగర్ పెద్దాయిపల్లి సేవాలాల్ చౌరస్తాలో బుడగ జంగం కమ్యూనిటి హాల్, గౌడ సంఘం కమ్యూనిటి హాల్‌కు పునాది వేయడం జరిగింది. అనంతరం మోతిఘనపూర్ గ్రామంలో జిపి భవనం, వడ్డెర భవన్ మైనార్టీ భవనం ప్రారంభోత్సవం, మోతిఘనపూర్ నుండి రాయికల్ గ్రామం వరకు బిటి రోడ్డుకు పునాది వేయడం జరిగింది. గంగాధరపల్లి నుండి రామేశ్వరం గ్రామం వరకు బిటి రోడ్డుకు పునాది వేశారు. సూరారం గ్రామం వద్ద వంతెన ప్రారంభోత్సవం, మన ఊరు మనబడి కింద స్కూల్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు. వీరనపల్లి గ్రామంలో యూత్ బిల్డింగ్, విలేజ్ నర్సరీ, స్మశాన వాటిక, సిసి రోడ్ల ప్రారంభోత్సవాలు, జిపి భవనానికి పునాది వేశారు. మాచారం గ్రామంలో అంగన్‌వాడి భవనం, స్మశాక వాటిక, సిసి రోడ్లు, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతివనం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవాలు చేశారు. జాలుగడ్డ తండాలో జిపి భవనం ప్రారంభోత్సవం నేర్లపల్లి గ్రామంలో మన ఊరు మనబడి, సిసిరోడ్ల ప్రారంభోత్సవం చేశారు. ఊటకుంట తండాలో పిఆర్ రోడ్డు నుండి రామునాయక్ తండా వరకు బిటి రోడ్డు, రాము నాయక్ తండాలోని సిసి రోడ్లు, దేఘావత్ తండా విలేజ్ స్పోర్ట్స్ గ్రౌండ్ ప్రారంభోత్సవాలు చేశారు. ఊటకుంట తండా నుండి నెర్లపల్లి గ్రామం వరకు

- మిగతా2లో..



వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



మైనార్టీ కమ్యూనిటి హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు..

**- మండలంలో బతుకమ్మ చీరలు,**

**కళ్యాణలక్ష్మి, బీసీబంధు చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యేజైపాల్‌యాదవ్**

**కల్వకుర్తి,అక్టోబర్ 04 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడంతో పాటు సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి దసరా కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలు,కళ్యాణలక్ష్మి, బీసీ బంధు చెక్కులు, గృహలక్ష్మి ప్రొసిడింగ్ కాప్సీతో పాటు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలు, మతాలకు సౌకర్యాలు కల్పించి రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారన్నారు. కేసీఆర్ మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేసి చూపిస్తారని,తెలంగాణ పథకాలంలో దేశంలోని ఏ రాష్ట్రంలో అమలులో లేవన్నారు. తెలంగాణ ఏర్పడక పోతే సంక్షేమం జరిగేదా, అభివృద్ధి ఫలాలు దక్కేవా అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు హైకమాండ్ ఢిల్లీలోఉంటే బీఆర్ఎస్‌కు హైకమాండ్ ప్రజలేనని చెప్పారు. యువతను క్రీడల్లో ప్రొత్సాహించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ ఆవరణలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని, యువతకు క్రీడా స్పోర్ట్స్ కిట్ అందించనున్నట్లు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను ఎమ్మెల్యే ప్రధానం చేశారు.

అంతకు ముందు కల్వకుర్తి మండలం వేపూర్ గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు గ్రామ సర్పంచ్‌తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు రాచోటి శ్రీశైలం, సూర్యప్రకాష్‌రావు, కుడుముల చైతన్య కిశోర్‌రెడ్డి, నూనె యాదమ్మ శ్రీనివాస్, సైదులుగౌడ్, బోజిరెడ్డి, గోరటి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్‌రాము, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



గృహలక్ష్మి ప్రొసిడింగ్ కాపీని లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## ఉద్యోగానికి సహకరించిన ఉచిత కోచింగ్ సెంటర్ శిక్షణ

**- కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించిన నందిని**

**- ఉద్యోగాలకోసం యువతులకు ఉచితంగా శిక్షణ ఇప్పించిన ప్రశాంత్‌రెడ్డి**



**దేవరకద్ర, అక్టోబరు 05 ప్రభాతవార్త:** ఉద్యోగానికి కోచింగ్ సెంటర్ ఉచిత శిక్షణ ఎంతగానో సహకరించింది. దేవరకద్రలో కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి యువతులకు ఉచితంగా శిక్షణ ఇప్పించారు. ఈ శిక్షణలో చిన్నచింతకుంట మండలం పర్దిపూర్‌కు చెందిన నందిని శిక్షణ తీసుకొంది. దీనికి తోడు తన ప్రతిభపాటవాలతో ప్రశాంత్‌రెడ్డి ఇప్పించిన శిక్షణలో నందిని శిక్షణ పొంది కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించింది. ఇదే తరహాలో ప్రతి ఏడాది ఉద్యోగాల కోసం యువతులకు దేవరకద్రలో ఉచిత శిక్షణ ఇప్పించాలనుకొంటున్నామని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. నందిని కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదిచడం ఎంతో సంతోషంతో పాటు తమ శిక్షణ సెటర్‌లో ఆమె శిక్షణ తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

## ఉప్పరపల్లిలో చీరాల పంపిణీ చేసిన సర్పంచ్ రాంరెడ్డి

**ఖిల్లాఘనపూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** ఖిల్లా ఘనాపురం మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ రాం రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న దసరా బతుకమ్మ చీరాలని గ్రామ మహిళలకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు సమక్షమాలో చీరలను మహిళలకు సర్పంచ్ అందజేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ రాం రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమైన పండుగలు దసరా పండుగ ని మన రాష్ట్ర ప్రజలు ఎంతో పవిత్రమైనది పండగ చేసుకుంటారు అని తెలంగాణలోని ఆడపడుచులందరికీ తెలంగాణ ప్రభుత్వం చీరలు పంపిణీ చేయడం అనవాయితీగా చీరలను ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్ బాలరాజు వార్డు మెంబర్లు వి విష్ణు గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎం సుధాకర్ సీనియర్ కార్యకర్తలు వి భార్గవ్ ఎం రామ్ రెడ్డి జి కృష్ణయ్య వర్ధరెడ్డి పరమేశ్వర్ వి. భాస్కర్ డి. రాములు జి. మునీందర్ మహిళలూ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉప్పునుంతల ఎంపిపి కాంగ్రెస్‌లో చేరిక..

**ఉప్పునుంతల, అక్టోబరు 05 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి, జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగృహంలో టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు డా. మల్లురవి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన



ఎంపిపి, జడ్పీటిసిలు మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మె ల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు వైఖరి నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. రెండు దఫాలుగా ఎంపిపి బాధ్యతలు కొనసాగిస్తూ వచ్చారు. అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామ వాస్తవ్యులు జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, ప్రభుత్వం పట్ల స్థానిక ఎమ్మెల్యే వైఖరి నచ్చగానే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. వారితో పాటు తిర్మలాపురం గ్రామానికి చెందిన తిప్పర్తి ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### పోతులమడుగు శ్రీవేణుగోపాలస్వామి

## ఆలయ కమిటీ ఛైర్మన్‌గా మళ్లీ మనెమోని..!!

**భూత్పూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం పోతులమడుగులోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ కమిటీ నూతన ఛైర్మన్‌గా గురువారం మళ్లీ మనెమోని సత్యనారాయణను గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక దేవాదాయశాఖ పరిశీలకురాలు వీణ సమక్షంలో నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలుగా మాజీ ఎంపిటిసి చల్లా పోలీస్ వెంకట్‌రెడ్డి, మూడావత్ రమే ష్‌చందర్, కమ్మరి జయశంకరాచారి, సాకలి సత్యమ్మ, సాకలి సత్యయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిచేత పరిశీలకురాలు వీణ ప్రమాణసీకారం చేయించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఈఓ నరసింహులు, సర్పంచి కమలమ్మ, ఎంపిటీసీ ఊషయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, విప్రుడు విజయ్‌శర్మ తదితరులు హాజరయ్యారు.



## మృతుల కుటుంబాలకు భరోసా...

**నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** మృతుల కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటామని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి భరోసాను ఇచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని 6వ వార్డ్ మెట్టుపల్లిలో రంగం రాములు గుండె పోటుతో మృతి చెందాడు. అలాగే 10 వ వార్డులో రేగు భగవంతు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి వేరువేరుగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరి మృతి వారి కుటుంబాలకు తీరని లోటని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రేగు భగవంతు కుటుంబానికి ఆర్థిక సహాయం ను చేశారు. ఆయన వెంట 6వ వార్డు కౌన్సిలర్ కంచె రాఘవేంద్ర, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరల పంపిణీ...



**పానుగల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏటా దసరా పండుగ సందర్భంగా పంపిణీ చేసే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం ఏ కార్యక్రమం తీసుకున్న అందరి శ్రే యస్సు కోసమే ఎన్నో పథకాలు చేపట్టిందని ఇందులో భాగంగా ప్రతి ఏటా నిర్వహించుకునే బతుకమ్మ పండగ సందర్బంగా చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు తసిల్దార్ రామ్ భాయి మాట్లాడుతూ బతుకమ్మ పండగ సందర్భంగా ప్రభుత్వం మహిళల కోసం చీరలను పంపించడం జరిగిందని మండల వ్యాప్తంగా 15,125 చీరలు రావడం జరిగిందని ప్రతి గ్రామంలో రేషన్ డీలర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు సహకరించాలని కోరారు.

## సజావుగానే సామాజిక తనిఖీ ..



**పానుగల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** 2022 జనవరి నుండి 2023 మార్చి ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక తనిఖీ లో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం జిల్లా అధికారుల నేతృత్వంలో తనిఖీ చేపట్టారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో దాదాపు 6.50 కోట్ల రూపాయలు పైగా ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి గత కొన్ని రోజులుగా ఎస్ఆర్పీలు నిర్వహించిన ఆడిట్..లను జిల్లా అధికారులు తనిఖీ చేపట్టారు. మండలంలోని రెండుమూడు గ్రామాల మినహాయించి అన్ని గ్రామాలు ఆడిట్ రిపోర్టులు సజావుగానే ఉన్నాయని రెండు మూడు గ్రామాలు ఉపాధి పనుల హాజరుకు సంబంధించి 37,900 జరిగాయని వాటిని రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు మిగిలిన అన్ని గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ సక్రమంగానే...కొనసాగిందని వారు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై గురువారం పానుగల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో 2022 జనవరి నుండి మార్చి 2023 వరకు ఆరున్నర కోట్ల రూపాయలతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఇందులో 37921 రూపాయలు అవకతవకలు జరిగినట్లు నిర్ధారించారు. ఇట్టి డబ్బులను రికవరీచెయ్యనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఏ ఏపీడి సుల్తాన్ అంబ్రుష్ పర్సన్ సత్యనారాయణ రెడ్డి జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రహీమ్, ఎస్ఆర్పిలు రంజిత్, శ్రీను, ఎంపీపీ మామిళ్ళ పల్లి శ్రీధర్ రెడ్డి, ఎంపీడీఓ, నాగేశ్వర్ రెడ్డి, ఎపీఓ కురుమయ్య, డిఆర్పీలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బతుకమ్మ, చీరల, కెసిఆర్ స్పోర్ట్స్ కిట్‌ను పంపిణీ..

**మల్దకల్, అక్టోబరు 05 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం మహిళలకు బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలకు రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదల ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, తెలంగాణ పండగ బతుకమ్మకు ఆడపడుచులకు దసరా పండగ కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికి చీరలు పంపిణీ చేసామన్నారు. యువత చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. వాటికి కావాల్సిన సామాగ్రి క్రీడా పరికరాలను కూడా కెసిఆర్ స్పోర్ట్స్ కిట్ అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల రైతు సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ యాకోబు, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ విష్ణు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకటరాములు, మధునాయకి, నరెందర్, నరసింహారెడ్డి, భాస్కర్, మండలపార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



మహిళలకు బతుకమ్మ చీరలు అందజేస్తున్న దృశ్యం



యువతకు స్పోర్ట్స్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే

## సర్పంచులకు స్పోర్ట్స్ కిట్ల అందజేత..!!

**- గ్రామీణ క్రీడలను అభివృద్ధి చేయడమే లక్ష్యమన్న మున్సిపల్ ఛైర్మన్..**

**- భూత్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో 14జీపీలకు కిట్స్ అందజేసిన ఛైర్మన్లు..**

**భూత్పూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని 14గ్రామపంచాయతీల సర్పంచులకు గురువారం స్థానిక మండల పరిషత్ కా ర్యాలయంలో సర్పంచులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్పోర్ట్స్ కిట్లను ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్, మండల పరిషత్ ఛైర్మన్లు బస్వరాజ్ గౌడ్, కదిరే శేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను అభివృద్ధి చేసేందుకు గ్రామ సర్పంచులకు స్పోర్ట్స్ కిట్లను అంద జేస్తోందన్నారు. గ్రామాలలో ప్రథమ పౌరులుగా పిలువబడే సర్పంచులు గ్రామస్థాయిలో క్రీడలను పెంపొందింపజేసేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు అత్యంత ప్రాముఖ్యతనిస్తోందని చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేసిన స్పోర్ట్స్ కిట్లను ఆయా గ్రామపంచాయతీల సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఇతర నాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, గడ్డం యాదయ్య, సత్తూర్ అశోక్‌గౌడ్, మేకల సత్యనారాయణ, గడ్డం ప్రేమ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, రాము రాథోడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, గడ్డం మునుస్వామి, సత్తూర్ రాకేష్‌లతో పాటు సర్పంచులు(ఆకుల వెంకటయ్య-తాటిపర్తి), అంజనేయులు నాయక్-భట్టుపల్లి)లతో పాటు ఎంపిడీఓ మున్నిబేగం, ఎంపీఓ విజయ్‌కుమార్, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ..

**రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ చీరల పంపిణీ**

**ధరూర్, అక్టోబరు 05 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బూరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన బతుమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు. ఎమ్మెల్యే సతీమణి సర్పంచ్ చేతుల మీదుగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే సతీమణి బూరెడ్డిపల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలకు రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదల ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తెలంగాణ పండగ బతుకమ్మకు ఆడపడుచులకు దసరా పండగ కానుకగా బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అందరికి చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ కేటాయించి మహిళలకు కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్, కుల, మత తేడా లేకుండా అందరికి పేదింటి ఆడపడుచులకు ఒక అన్నగా ఒక కొడుకుగా ఒక బిడ్డగా ముఖ్యమంత్రి కెసిఆర్ బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ చీర పంపిణీ నేటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం విశ్వహిందూ పరిషత్‌ఆధ్వర్యంలో శ్రీమదాంధ్ర మహాభాగవతశ్లోకంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రవిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, మహిళా నాయకురాలు రాధమ్మ, రాధ, జంగిలమ్మ, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.



మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అఖిల్‌ను సన్మానించిన పలువురు నేతలు..!!



కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన మొహ్మద్ అఖీల్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్



అఖిల్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు సాధిక్, నవీన్, నర్సింహ్మారెడ్డి తదితరులు

**భూత్పూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ పదోవార్డుకు చెందిన స్వర్గీయ లతీఫ్ మనవడు మొహ్మద్ అఖీల్‌ను గురువారం పలు పార్టీల నాయకులతో పాటు మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ శాలువలు పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రశంసించారు. చిన్నవయస్సులో తమ ప్రతిభతో ఉద్యోగం సంపాదించిన అఖిల్ మున్ముందు గొప్ప పదవులు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు ఇతర నాయకులు బోరింగ్ నర్సింహులు, వడ్ల బ్రహ్మయ్య, సత్తూర్ సదానంద్‌గౌడ్, ఆకుల వెంకటయ్య(తాటిపర్తి పర్సంచి), సత్తూర్ సురేష్‌గౌడ్, డీలర్ నర్సింహ, గడ్డం మునుస్వామి, గడ్డం బీమాస్వామి, మాల వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మొహ్మద్ సాధిక్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్, కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు అస్లం, గుడ్డు తదితరులు పాల్గొని మొహ్మద్ అఖీల్‌ను శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..

**కోయిల్‌కొండ, అక్టోబరు 05 ప్రభాతవార్త :** కురుమ యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించడం జరిగిందని ఎంపిపి శశికళ భీంరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో కురుమ యాదవులకు ఎంపిపి శశికళ భీమ్‌రెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ వనజ వాల్యానాయక్, ఎంపిటిసి కవిత గొర్రెలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ యాదవుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలతో యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెంది ముందుకు సాగాలన్నారు. గొర్రెలను అమ్మకుండా జీవనోపాధిని పొందాలని ఎంపిపి ఈ సందర్భంగా కురుమ యాదవులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మరె క్కడా కూడా అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకుడు మోదీపూర్ రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.



గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎంపిపి

## రెండవసారి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దుతో నిరుద్యోగుల జీవితాలను మరోసారి రోడ్డుకీడ్చిన ప్రభుత్వం..

**ఎబివిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**

**గద్వాల ప్రతినిధి, అక్టోబరు 05 ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపరు లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత వైఖరి అని గద్వాల ఎబివిపి జిల్లా కన్వీనర్ సురేష్ మాట్లాడుతూ గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 ఇతర ప్రశ్నా పత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన అనేక ఉద్యమాల కారణంగా పరీక్షలను రద్దుచేసి నిర్వహించిన రీ పరీక్షలో కూడా సరైన చర్యలు పాటించకుండా ఇష్టానుసారంగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి రెండోసారి కూడా పరీక్ష రద్దుకు కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండోసారి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇచ్చి అసైంటిఫిక్‌గా పరీక్ష నిర్వహించడం కారణంగా పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండోసారి గ్రూప్ 1 పరీక్ష రద్దు చేయడం జరిగిందని ఈ ప్రభుత్వానికి ఉద్యోగాలు భర్తీ చేయాలనే ఉద్దేశం లేదని ఎన్నికలు దగ్గరకొస్తున్నాయనే కారణంతో ఓటు బ్యాంకు కోసం అడప దడప నోటిఫికేషన్లు ఇస్తూ పేపర్ లీకేజీలతో కుట్రపూరితంగా నిరుద్యోగుల పట్ల శాపంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంఘటన కార్యదర్శి హరీష్, నగర కార్యదర్శి గణేష్, ఎస్ఎఫ్‌డి కన్వీనర్ నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్, కళామంచ్ వెంకటేష్, నరేష్, తేజ, మురళి, అనిల్, పవన్, నవీన్, వీరశేఖర్, అంజి, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఎబివిపి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

## కోయిల్‌సాగర్‌లో తగ్గిన నీటిమట్టం..

**- 31.10 ఫీట్లకు తగ్గిన నీరు**

**- అమకట్టుకు కొనసాగుతున్న నీటిసరఫరా**

**దేవరకద్ర, అక్టోబరు 05 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం తగ్గుతూ వస్తుంది. వర్షాలు కురవకపోవడం, జూరాల నుండి నీటిసరఫరాను నిలిపివేయడంతో ప్రాజెక్టులో నీటిమట్టం ఏకంగా 31.10కు తగ్గింది. ప్రాజెక్టు నీటి నిల్వస్థోమత 32.5 ఫీట్లు. ఇదిఇలా ఉండగా ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం త్వరగా తగ్గడానికి ఆస్కారమేర్పడుతుంది.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు..

**దేవరకద్ర, అక్టోబరు05 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు గురువారం రైతులు విక్రయానికి 54 కింటాళ్ల హంస ధాన్యాన్ని తీసుకవచ్చారు. అయితే అత్యధికంగా కింటాల్ హంస ధాన్యానికి రూ. 2011ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ. 2000 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## దేవరకద్ర పాఠశాలను పరిశీలించిన డిఈఓ

**దేవరకద్ర, అక్టోబరు 05 ప్రభాతవార్త:** దేవరకద్రలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం డిఈఓ రవీందర్ పరిశీలించారు. దేవరకద్ర ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ (అల్పాహారం) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో అట్టి ఏర్పాట్లను పరిశీలించడా నికి డిఈఓ రవీందర్ దేవరకద్రకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టే ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సింగమ్మతో పాటు పంచాయ తీ సిబ్బందికి ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో యంఈఓ జయశ్రీ, ఏయంఓ దుంకుడు శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకద్ర ఎస్టీఓకు ఘనసన్మానం

**దేవరకద్ర, అక్టోబరు 05 ప్రభాతవార్త:** దేవరకద్ర సబ్‌ట్రెజరీ ఎస్టీఓ బాలగోపాలచారికి తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలతో సన్మానించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అబ్దుల్‌హఖ్, దేవరకద్ర బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామలింగం, కౌకుంట్ల ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయుడు సుమన్ మహరాజ్‌లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**పోలీస్ ఉద్యోగం సంపాదించిన**

## యువతని అభినందించిన ఎమ్మెల్యే

**దేవరకద్ర, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** పోలీస్ ఉద్యోగం సంపాదించిన దేవరకద్ర మండలం గూరకొండ గ్రామానికి చెందిన యువతి కుర్వ అరుణను గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ ఉద్యోగంలో బాగా రాణించాలని ఆమెను సూచించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ మండలం అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరల పంపిణీ

**ఉప్పునుంతల, అక్టోబరు 05 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా ఆడపడుచులకు అందజేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గురువారం మండలంలోని తాడూరు, కొరటికల్, వెల్టూరు గ్రామాలలో ఎంపిడిఓ లక్ష్మణరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తాడూరు సర్పంచ్ అలివేల కృష్ణయ్య, కొరటికల్ సర్పంచ్ గోపిరెడ్డి రమేష్‌రెడ్డి (శోభన్‌రెడ్డి), పంచాయతీ కార్యదర్శులు తులసిరామ్, ఉమాశంకర్, లలిత, రేషన్‌డీలర్లు మహిళాసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.



## దహణ సంస్కారాలకు సహాయమంచిన మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గం రేవల్లి మండలం గౌరిదేవి పల్లి గ్రామానికి చెందిన కొరుపాల కిష్టయ్య మరణించగ దహణ సంస్కారాల నిమిత్తం గ్రామ కాంగ్రెస్ నేతలు ఆర్థిక సహాయం అందివాలని వనపర్తి నియోజ కవర్గ నేత మేఘారెడ్డి దృష్టికి తీసుకువెల్లగా మానవతా దృక్పథం తో స్పందించి దహణసంస్కారాల కు మేఘన్న భరోసా పథకం క్రింద అయిదు వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ స భ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కోరుపాల రమేష్, కను కట్ల తిరుపతయ్య, ఈర్ల బాలపీరు, తిప్ప కాశన్న తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నలా సీఎం కేసీఆర్..
- ప్రతి ఆడబిడ్డ మోములో చిరునవ్వు చూడాలన్నదే సీఎం కేసీఆర్ అకాంక్ష
- దసరా కానుకగా బతుకమ్మ చీరలు
- 8న మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి
- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, అక్టోబర్5 ప్రభాతవార్త:** గత ఉమ్మడి పాలనలో అనాధరణకు గురైన తెలంగాణ ప్రభుత్వం... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దిగ్విజయంగా ఇంటింటికి కొనసాగుతున్నాయని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నలా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని, పేదలసంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఆడబిడ్డ మోములో చిరునవ్వు చూడాలన్నదే సీఎం కేసీఆర్ అకాంక్ష అని ఆయన కొనియడారు. అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగి 18 ఏండ్లు నిండిన యువతులకు, మహిళలకు బతుకమ్మ చీరలు అందిస్తున్నట్లు తెలిపారు. 287 రకాల డిజైన్లతో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సమైక్య పాలకులు బతుకమ్మ గొప్పతనాన్ని విస్మరించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ గొప్పతనాన్ని ప్రపంచదేశాలు సైతం గుర్తించి కీర్తిస్తున్నాయన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టి పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నారన్నారు. యువతకు స్పోర్ట్స్ కిట్స్, ఉప్పునుంతల మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందించారు.



సభాస్థలిని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**8న మంత్రి కేటీఆర్ రాక:** అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు అందించేందుకు నిర్మాణం చేపట్టనున్న శ్రీ ఉమామహేశ్వర, లక్ష్మి చెన్నకేశవ, మద్దిమడుగు అంజన్న, నిరంజన్‌షా వలి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు ఈ నెల 8న శంకుస్థాపన నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. అనంతరం పైలాన్ ఆవిష్కరణ చేయనున్నారని, అదే విధంగా రైతులు, ప్రజలతో కలిసి భారీ బహిరంగ సభ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 8న మంత్రి కేటీఆర్ రానున్న సందర్భంగా బహిరంగ సభ స్థలాన్ని రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్‌తో కలిసి ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పరిశీలించారు. మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ విష్ణు వర్ధన్, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు శుభకాంక్షలు



**గద్వాల ప్రతినిధి, అక్టోబరు05 ప్రభాత వార్త :** నూతనంగా ఎన్నికైన తెలం గాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు బహుజన సేన గద్వాల జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య శుభకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో పరిశ్రమల భవన్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో వేలాది ఎస్సీ,ఎస్టీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని,ఎంతోమంది కోర్టుల చుట్టు పోలీస్ స్టేషన్‌ల చుట్టు తిరుగుతున్నారని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులైన ఇంతవరకు పరిహారం అందలేని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. చైర్మన్ స్పందిస్తూత్వంగా పరిశీలించి ఎస్సీ,ఎస్టీలకు త్వరగా న్యా యం చేస్తామని హామీ ఇచ్చారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన లావణ్య

**వనపర్తి క్రైం,అక్టోబర్ 5,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు కానిస్టేబుల్ తుది ఫలితాలను గురువారం వెల్లడించారు.వనపర్తి పట్టణం గాంధీనగర్‌కు చెందిన ఏర్పుల శ్రీరాములు యాదవ్,శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె ఎర్పుల లావణ్య కమ్యూనికేషన్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది.తండ్రి శ్రీరాములు మాధవరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.తల్లి గృహిణి.లావణ్య పదో తరగతి వరకు పట్టణంలోని సెయింట్ థామస్ స్కూల్లో, పెబ్బేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా,హైదరాబాదులోని మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 2021 సంవత్సరంలో బీటెక్ పూర్తి చేసింది.లావణ్య ఎలాంటి కోచింగ్ లేకుండా స్వతహాగా చదివి తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించింది.కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉద్యోగంసాధించినట్లు లావణ్య పేర్కొన్నాది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరానికి ప్రవేశ గడువు పొడగింపు : ప్రిన్సిపాల్



**వీపనగండ్ల, అక్టోబర్5,ప్రభాతవార్త:** జూనియర్ కళాశాలలో 2023,24 విద్య సంవత్సరానికి ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందడానికి ఈ నెల 9వ తేదీ వరకు ఇంటర్మీడియట్ బోర్డు గడువు పెంచారని వీపనగండ్ల మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పదవ తరగతి పాసైన విద్యార్థులు ఇప్పటివరకు అడ్మిషన్ పొందని వారు ఎవరైనా ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ప్రైవేట్ కళాశాలలో అర్థిక భారంతో విద్యా సంవత్సరం మధ్యలో వదిలేసిన విద్యార్థులు ఎవరైనా ఉంటే మా కళాశాలలో అడ్మి షన్ పొందవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి తెలియజేశారు.

## శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు



నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఈ నెల 15 నుంచి 25 వరకు మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం బుధవారపేట ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన మండల ఆర్యవైశ్య సంఘం సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా జూలూరి సైదులు, ప్రధాన కార్యదర్శిగా పాలాది సంతోష్, కోశాధికారిగా పూరి అనిల్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన ఉత్సవ కమిటీని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పూరి వజ్రలింగం, మిర్యాల రాజయ్య, పూరి రమేష్, పూరి శివ, జూలూరి కుమారస్వామి, కృష్ణ, ఉప్పు శ్రీనివాస్, బికుమాండ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి



సమ్మెలో సంఘీభావం తెలుపుతున్న కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్

**కల్వకుర్తి, అక్టోబర్5 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న నిరవధిక సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. మధ్యాహ్న భోజన పథకం సమ్మె శిబిరాన్ని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అనురాధ, కార్యదర్శిశాంతమ్మ, ఉపాధ్యక్షురాలు పి.నిర్మల,సహాయ కార్యదర్శి టి.నిర్మల,కమలమ్మ, యాదమ్మ, భారతమ్మ, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు



కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను వివరిస్తున్న కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 05 ప్రభాతవార్త:** తెల్కపల్లి మండలం నడిగడ్డ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలతో గడప గడపకు తీసుకెళ్లారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా విష్కరణ చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు.నియోజకవర్గంలోని ప్రతి పేద వాడికి 6 గ్యారెంటీలు అందు తాయని, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కార్యక్ర మంలో తాడూర్ జెడ్పీటీసీ రోహిణిరెడ్డి, మాజీ ఎంపీపీ బంద పర్వతాలు, నాయకులు శివారెడ్డి, అవంతిశంకర్,నిర్మల,వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్, టై, బెల్ట్స్ పంపిణీ

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పంజుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, టై, బెల్ట్స్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవీక్లబ్ 108 ఎ గవర్నర్ మెడిశెట్టి రామకృష్ణ సందర్శన సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, టై, బెల్ట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు గొప్ప గొప్ప స్థానాల్లో స్థిరపడ్డారని, మీరు కూడా కష్టపడి బాగా చదివి ఉన్నతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎల్లయ్యగౌడ్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ ఆకుతోట మధుమోహన్, రీజియన్ చైర్మన్ ఈరువెంటి రమేష్, రీజియన్ సెక్రటరి జూలూరి సత్యనారాయణ, జోన్ చైర్మన్ పోల విజయ్‌కుమార్, కల్వకుర్తి వాసవి, వనితాక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీలక్ష్మి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వలక్ష్మి ఆంజనేయులు, ట్రెజరర్ దుగ్గి ధనలక్ష్మి, అశోక్, జోన్ చైర్మన్ కండె కృష్ణ, చంద్రశేఖర్, నాయకులు గణేష్, ఉపాధ్యాయులు పాండు, పుష్పలత, తిరుపతమ్మ, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రధాని నరేంద్రమోడీ

- హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నేతలు



హర్షం వ్యక్తం చేస్తున్న బీజేపీ శ్రేణులు

**వనపర్తి క్రైం, అక్టోబర్5,ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో పాలమూరు బహిరంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలను అమలుకు శ్రీకారం చుట్టారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము తెలి పారు.అందులో భాగంగానే గురువారం ప్రధాన మంత్రి నివాసంలో అత్యవసర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి పసుపు బోర్డు,సమ్మక్క,సారక్కగిరిజన యూనివర్సిటీ ఆమోదించి నిధులు మంజూరు చేయడంతో బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ గిరిజన యూని వర్సిటీలో వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభించేటట్లు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.మహిళలకు వంట గ్యాస్ సిలిండర్ పైన సబ్సిడీ రూ.300 పెంచినట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర క్రిష్ణ జలాల పంపిణీ ట్రిబ్యునల్ కమిటీ వేయడంతో ఎన్నో ఏళ్ళ పోరాట ఫలితం దక్కిందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట ఇచ్చిన రెండు రోజులకేకేంద్ర క్యాబినెట్ ఆమో దం చేయడం పట్ల పాలమూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై రూ.280,డీజిల్ పై రూ.29,పెట్రోల్ పై రూ.33 ప్రజల నుంచి పనులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం పై బీఆర్ఎస్ ప్రభుత్వం నిందలు వేయడం సరికాదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్య ప్రజల నుంచి పన్నుల రూపంలో ముక్కు పిండి వసూళ్లు చేస్తుందని ఆరో పించారు.ఎక్కువ మొత్తంలో పన్నులు వసూలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి కేంద్రం పైన నెట్టుతున్నారని మండి పడ్డారు.కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తుందన్నారు.దేశ ప్రధాన మంత్రి అధికార కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్రానికి వస్తుంటే సీఎం కేసీఆర్ ఎందుకు మొఖం చాటేస్తున్నారో ప్రజలకు చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నారాయణ, రామన్ గౌడ్,సుమిత్రమ్మ, చిత్తారి ప్రభాకర్, రామ్మోహన్,అనుజ్ఞ రెడ్డి,రాయన్న సాగర్,నందిమల్ల రవి,రఘు, గోవిందు, రాము, రఘు,రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది

- మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్
- మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న బృంగి ఆనంద్‌కుమార్

**కల్వకుర్తి, అక్టోబర్ 05 ప్రభాతవార్త:** అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని, ప్రమాదం జరిగినప్పుడు ప్రాణపాయ స్థితి నుంచి కాపాడటంలో రక్తం చాలా ఉపయోగపడుతుందని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణపాయ నుంచి మనుషులను కాపాడవచ్చునన్నారు. మిత్ర ఫౌండేషన్ స్థాపించి సంవత్సరం పూర్తి కావడంతో మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషకరమైందని, ఫౌండేషన్ చైర్మన్ కుడుముల చంద్రకాంత్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియడారు. ఫౌండేషన్ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయడం వల్ల రాష్ట్రంలో రక్తం కొరత నివారించవచ్చునన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుండే మిత్ర ఫౌండేషన్ తరుపున స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదాన చేయడం శుభ పరిణామమని ఆయన తెలిపారు. రక్తదాన శిబిరంలో 69 మంది యువకులు రక్తదానం చేసినట్లు చైర్మన్ కుడుముల చంద్రకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంలో లయన్స్ బావండ్ల వెంకటేష్, కౌన్సిలర్లు హన్మనాయక్, ఏజాస్, గోరటి శ్రీనివాసులు, నాయకులు రమాకాంత్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎంపిపి శశికళభీమ్‌రెడ్డి

**కోయిల్‌కొండ,అక్టోబరు5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని ఆడపడుచులకు దసరా ఉత్సవాలను పుర స్కరించుకుని దసరా పండగ కానుకగా బతుకమ్మ చీరలను మన గ్రామానికి పంపించారని ఎంపిపి శశికళభీమ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, సంగనోనిపల్లి, వింజమూరు, రామన్నపల్లి తండా, అంకిళ్ల తదితర గ్రామాలలో బతు కమ్మ చీరలను జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డితో కలిసి ఎంపిపి ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను మహిళలు ఘనంగా జరుపుకోవాలని ముఖ్య మంత్రి కెసిఆర్ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్య తనిచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత నివ్వడం తెలంగాణ ప్రభుత్వం ముందున్న లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల సీనియర్ నాయకులు మోదీపూర్ సర్పంచ్ రవి, ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ వనజ వాల్యానాయక్, ఎంపిటిసి కవిత, వింజ మూరు సర్పంచ్ నారాయణరెడ్డి, సంగనోనిపల్లి సర్పంచ్ ఆర్. అనిత భీమ్‌రెడ్డి, వింజమూరు ఉపసర్పంచ్ భీమయ్య యాదవ్, అంకిళ్ల సర్పంచ్ రజిత రవిందర్‌రెడ్డి, ఎంపిటిసి రఘునాథ్, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఐకెపి ఎపిఎం విజయకుమారి, ఐకెపి సిసి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కిట్‌లను అందజేసిన జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి



**అడ్డాకుల,అక్టోబరు5 ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన అన్ని గ్రామ పంచాయతీలకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా వచ్చిన క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు వేరే ఇతర ఆటల క్రీడా సామాగ్రిని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్లను ఎంపిపి నాగార్జునరెడ్డి, జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి జడ్పీటిసి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి యువత క్రీడల్లో రాణించాలని ప్రోత్సహిస్తుందని తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం సీఎం కప్ 2023 క్రీడా పోటీలను నిర్వహించిందని గుర్తు చేశారు. గ్రామీణ యువత స్పోర్ట్స్ కిట్స్‌ను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు మండల సింగిల్ విండోచైర్మన్ జితెందర్‌రెడ్డి, ఎంపిడిఓ మంజుల, ఎంపిఓ శ్రీదేవి, సూపరింటెండెంట్ శివప్రసాద్, ఎంపిటిసిలు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు గ్రామ పంచాయతీ సెక్రెటరీలు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బాలానగర్ మండలంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

బిటి రోడ్డు, దేఘావత్ తండా నుండి రామ్‌జీ తండా వరకు బిటి రోడ్డు అంగన్‌వాడి భవనానికి పునాదులు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పంటలు పచ్చగా ఉన్నాయని, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మైనార్టీలు బాగా చదువుకొని పైకి వస్తున్నారని పేర్కొన్నారు. మిగతా అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని, ఎన్నికల్లో తనను భారీమెజార్టీలో గెలిపించాల్సి న బాధ్యత ప్రజలదేనని, ఓట్లువేసి ప్రజలు తమ బాకీని తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిసిసి ఛైర్మన్ వాల్యానాయక్, డిపిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి కమలా, వైస్ ఎంపిపి వెంకటచారి, పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, లక్ష్మణ్ నాయక్, మార్కెట్ కమిటి చైర్మన్ రజిని, జగన్‌నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాలతి యాదిరెడ్డి, చంద్రకళ బాలయ్య, కొమరమ్మ, నర్సింలు, మల్లేష్ యాదవ్, ఎంపిటిసిలు దేశ్ముఖ్ ప్రతాపరెడ్డి, ప్రదీప్‌గౌడ్, లింగు నాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, జగన్‌నాయక్, మండల ముఖ్య నాయకులు, మండలపార్టీ కమిటి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండలానికి సంబంధించిన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా, కార్మిక,రైతు,అనుబంధ కమిటీల నాయకులు, సింగిల్ విండో మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు,గ్రామ రైతు విభాగంనాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అనుబంధ సమితి నాయకులు, మండల యువజన, విద్యార్థి విభాగం సోషల్ మీడియా కమిటి నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థి విద్యాభివృద్ధికి అండగా సుంకిరెడ్డి చేయూత



**కల్వకుర్తి, అక్టోబర్ 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేష్ ఎంబీబీఎస్ చదువుతున్నాడు. విద్యాభివృద్ధికి ఆర్థిక ఇబ్బందులు ఎదురు కావడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముందుకొచ్చి విద్యార్థి మల్లేష్ విద్యాభివృద్ధికి రూ.30వేలు అందించి చేయూతగా నిలిచారు. మల్లేష్ కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు, కిష్టారెడ్డి, రఘు, యాదయ్య, హసన్ తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



**ఇటిక్యాల,అక్టోబరు 05 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేసేందుకు ఇప్పటికే గ్రామాలకు చేర్చారు. గురువారం మండల కేంద్రంలోని ఇటుకలలో ఎంపిడిఓ రాఘవ స్థానిక సర్పంచ్ సరోజమ్మ, ఎంపిటిసి వెంకటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా మండల పరిధిలోని ఉదండాపురం, శనగపల్లి, వల్లూరు తదితర గ్రామాలలో దాదాపు 15 గ్రామ పంచాయతీలకు పైగా సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిల ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. శనివారం నాటికి మండలంలో బతుకమ్మ చీరలు పంపిణీ ముగుస్తుందని ఎంపిడిఓ రాఘవ తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చిన్నచింతకుంట,అక్టోబరు 05 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన వ్యక్తి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారని ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గూడూరు గ్రామానికి చెందిన హరిజన కురుమన్న (48)సెప్టెంబర్ 28న మద్యం మత్తులో క్రిమిసంహారక మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని ఎస్సై తెలిపారు. మృతుని మామ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి

**ఉండవెల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలో గురువారం ఏర్పాటు చేసిన 100 పడకల ఆసుపత్రిని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డా.వీఎం అబ్రహాం, జిల్లా అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు,జడ్పీటిసిలు,ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**గద్వాల ప్రతినిధి, అక్టోబరు5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ధరూర్ నుండి ధరూర్ స్మశాన వాటిక పారుచర్ల గ్రామానికి వెళ్లే రహదారిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆందోళన చేశారు. పులా రెడ్డి అనే వ్యక్తి స్మశానానికి వెళ్లే దారిలో భవన నిర్మాణం చేయడం మట్టికొట్టి చదువును చేసుకోవడంతో రోడ్డును కబ్జా చేసుకోవడం జరిగింది. ఈ రోడ్డు వివాదంలో కబ్జాదారులకు గ్రామస్తులకు మాటామాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. రోడ్డుపై పెద్ద మొత్తంలో ఇరు వర్గాలు వారు ఒకరిపై ఒకరు దాడు లకు దిగారు.ఈ సంఘటన మండల కేంద్రంలో కలకలం రేపింది. కబ్జా దారులపై మండల అధికారులు, పోలీస్ అధికారులు స్పందించి కబ్జాదారుల ను కఠినంగా శిక్షించాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం రాలేదని ఉరివేసుకున్న విద్యార్థి

**ధరూర్, అక్టోబరు 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కానిస్టేబుల్ ఉద్యోగం రాలేదని మనస్తాపం చెందిన ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న దేవర్జిన్ తండ్రి పెద్ద నరసింహులు (22) కానిస్టేబుల్ పరీక్షా ఫలితాలలో తన పేరు లేదని తీవ్ర మనస్తాపం చెంది మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## బిఆర్ఎస్ నాయకుని పరామర్శించిన జడ్పీటిసి

**అడ్డాకుల, అక్టోబరు 5 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం పెద్దమునుగాల్‌చేడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి వెంకట్ రాములు సాగర్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి పొందుతున్న ఆయనను పరామర్శించి వారియోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు.సమయానికి వైద్యుల నియమాలు, సూచనలు పాటించి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరాములు, సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపిటిసి చంద్రయ్య, రాజు, చెన్నయ్య పాల్గొన్నారు.

## పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన


అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, అక్టోబర్5 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో రూ.100 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థాని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఆయా కాలనీల్లో కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని, మున్సిపాలిటికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, పీఏసీఎస్ చైర్మన్‌తలసానిజనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు రాచోటి శ్రీశైలం, సూర్యప్రకాష్‌రావు, కుడుముల చైతన్య కిశోర్‌రెడ్డి, నూనె యాదమ్మ శ్రీనివాస్, సైదులుగౌడ్, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్‌రాము, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీలు


కాంగ్రెస్ గ్రామ కమిటిని ఎన్నుకున్న దృశ్యం

**నవాబ్‌పేట, అక్టోబరు 05 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామ కమిటీలు వేయడం జరిగింది. కాకర్లపహాడ్ గ్రామంలో గ్రామ అధ్యక్షునిగా వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి గొర్ల నర్సింలు అదేవిధంగా కారుకొండ, గ్రామ అధ్యక్షులుగా శ్రీనివాస గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కెసిరెడ్డి సుదర్శన్, సిద్దోటం గ్రామ అధ్యక్షునిగా రాంచంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా చాకలి రమేష్‌ను నియమించారు. కార్యక్రమంలో పిసిసి మైనార్టీ ప్రధాన కార్యదర్శి షబ్బీర్‌అలీ, జడ్చర్ల ఇంఛార్జి మైనార్టీ సెల్ మైనుద్దిన్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు హరినాయక్, ఎస్సీ సెల్ చందు, ఆర్.చౌదూరు సర్పంచ్ వెంకట్, చౌదూర్ గోపాల్, సిపూర్ గ్రామ అధ్యక్షులు సత్యంగౌడ్, జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ నీలియానాయక్, భాస్కర్‌నాయక్, కేశవరంపలిల ఉపసర్పంచ్ సంతోష్‌కుమార్, నవాజ్‌రెడ్డి, రాములు, నారంజె, పరశురామ్, నరేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

## పిల్టర్ ఇసుక కేంద్రాల ధ్వంసం

**మహ్మదాబాద్, అక్టోబరు5 ప్రభాతవార్త:** మండలంలోని అన్నారెడ్డిపల్లి వాగుసమీపంలో గల ఫిల్టర్ ఇసుక కేంద్రాలను మహ్మదాబాద్ సమీపంలోని సాకిరేవు దగ్గర గల ఫిల్టర్ ఇసుక కేంద్రాలను గురువారం రెవెన్యూ అధికారులు జెసిబి సహాయంతో ధ్వంసం చేశారు. ఫిల్టర్ ఇసుక కేంద్రాల్లో అక్రమంగా ఫిల్టర్ ఇసుక తయారు చేసిన తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఏసయ్య అన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ యాదగిరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజాసౌలభ్యం కోసం మండలాల ఏర్పాటు

- త్వరలోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు
- ముఖ్యమంత్రి కృషి వల్లే మండలం ఏర్పాటు
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి
- ఎర్రవల్లి కొత్త మండల తహసీల్దారు కార్యాలయం ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే


తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే



**ఇటిక్యాల, అక్టోబరు 05 ప్రభాతవార్త:** ప్రజలకు దగ్గరగా ప్రజా సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేస్తుందని ప్రజల కోరిక మేరకు కొత్తగా ఎర్రవల్లి మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని 15 గ్రామ పంచాయతీల ప్రజల ఆకాంక్ష మేరకు స్థానిక ఎమ్మెల్యే అబ్రహం పట్టుదలతో మండలం ఏర్పాటు విషయమై నా దృష్టికి తేవడం జరిగిందని నేను ముఖ్యమంత్రి దృష్టికి తేవడం జరిగిందని నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా కొత్తగా ఎర్రవల్లి మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం కొత్తగా ఎర్రవల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, ఆర్డీఓ చంద్రకళ, ఇంఛార్జి తహసిల్దార్ నందిని, ఇటిక్యాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిపి స్నేహ శ్రీధం రెడ్డి, అదేవిధంగా స్థానిక సర్పంచ్ జోగుల రవితో కలిసి మంత్రి నిరంజన్‌రెడ్డి, ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాంలు, రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఎర్రవల్లి మండలం ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల ఏర్పాటుతో రానున్న రోజుల్లో ప్రభుత్వ స్థలాలు గుర్తించినట్లయితే ఆ స్థలంలో తహసిల్దార్, ఎంపిడిఓ జూనియర్ కళాశాల, విద్యుత్ శాఖ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వ్యవసాయశాఖ కార్యాలయం ఇతర కార్యాలయాలు నిర్మించడానికి అవకాశం ఉందన్నారు. మండలం ఏర్పాటుతో ఈ మండలంలో కలిసి గ్రామాల ప్రజలకు ఇకనుండి అన్ని రకాల సేవలు అందుతాయని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చని ఎర్రవల్లి కొత్త మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రజలు ఆదరించాలని కోరారు. అంతకు ముందు ఆలయంలో కొత్త మండల ఇంచార్జి తహసిల్దార్ నందిని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు డా.అజయ్, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్‌ఐ సుదర్శన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శోభ, ధరణి ఆపరేటర్ రాఘవేందర్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్‌చారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రవిందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఈదన్న, మధునాయుడు, ఈరన్న, మల్లన్న,నాయకులు శ్రీధర్‌రెడ్డి, సత్య నారాయణరెడ్డి, రాగన్న, పాపిరెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, వెంకట్రాంరెడ్డి, వల్లూరు ఎంపిటిసి సువార్తమ్మ, ఉప సర్పంచ్ పద్మా వెంకటన్న, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి


ఎంపిడిఓ కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి నాయకులు

**చిన్నచింతకుంట, అక్టోబరు 05 ప్రభాతవార్త:** గ్రామ సభలోని ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక చేపట్టాలనే డిమాండ్‌తో గురువారం బిజెపి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన గృహలక్ష్మి, బిసి, మైనార్టీ, దళిత బంధులను నిజమైన అర్హుల ఎంపికను గ్రామసభలు చేయకుండా బిఆర్ఎస్ నేతల ఇండ్లలో ఎంపిక చేయడమేంటని వారు ప్రశ్నించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వపథకాలకుఅర్హులు కారా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని బిఆర్ఎస్ నేతలు ప్రజలు మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. గృహలక్ష్మి పథ కానికి దాదాపు 7 వేల మంది దరఖాస్తు చేసుకున్న వారికి కాకుం డా అధికార పార్టీ నాయకులు, వాళ్ల ఇంట్లో కూర్చుని వారికి అనుకూలంగా ఉన్నవాళ్లకు ఈ పథకాలకు ఎంపిక చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు మాత్రమే ఇవ్వాలని సీఎం కెసిఆర్ చెబుతుంటే ఇక్కడి స్థానిక బిఆర్ఎస్ నాయకులు, వారి స్వార్థం కోసం నిజమైన లబ్దిదారులను మోసం చేస్తున్నారన్నారు. అధికారులు కూడా బిఆర్ఎస్ నాయకులకు వత్తాసు పలుకుతూ పని చేస్తున్నారని దీనిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గ్రామాలలో గృహలక్ష్మి పదిమంది, బిసి, మైనార్టీ, దళితబంధులకు ముగ్గురు చొప్పున లబ్దిదారులు ఎంపిక చేపడుతూ మిగతా మలి విడతలో ఇస్తామని వారిని మోసం చేస్తున్నారని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎంపిడిఓ కార్యాలయం గేటు మూసివేసి బిజెపి కార్యకర్తలు బైఠాయింపుతో ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ పథకాలకు నిజమైన లబ్దిదారులను గ్రామ సభలోనే ఎంపిక చేయాలనే డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దశరథ్, జిల్లా నాయకులు రాములు, ఎర్ర వెంకటన్న, మండల ప్రధాన కార్యదర్శిలు నరెందర్‌జీ, నరేష్, మండల నాయకులు బాలరాజుగౌడ్, మసన్న, రుతుకుమార్‌గౌడ్, చిట్టన్న, కృష్ణారెడ్డి, రామరాజు, మైను, లంకలదేవి, దేవన్న, బాలకృష్ణ, సూరి, రాములు, వెంకటేష్, సతీష్, శివ పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప పాదయాత్రను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి మాదిగ


పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**చిన్నంబావి, అక్టోబరు 05 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగల విశ్వరూప మహాసభ పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను చిన్నంబావి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవరి రమేష్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. వారు మాట్లాడుతూ వచ్చే శీతాకాలం పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న అలంపూర్ నుండి ప్రారంభం అయ్యే మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 7 హైదరాబాద్ వరకు పాదయాత్ర కొనసాగుతుందని వారు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కోసం విద్యా, ఉద్యోగాల్లో న్యాయమైన వాటాకోసం మాదిగ, ఉపకులాల భవిష్యత్ కోసం సామాజిక న్యాయం అమలు కోసం మందకృష్ణ మాదిగ మహా పాదయాత్రను విజయవంతం చేయడానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం మట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మీసాల నాగరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ కల్మూరి కురుమయ్య,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పరశురాముడు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు బచ్చలకూర నరసింహ, శ్యాం ప్రసాద్ మాదిగ, తగరం కాన్సిరాం మాదిగ,బాలవెంకట్, నారాయణ, చిన్న కురుమయ్య, జయరాం పాల్గొన్నారు.

# పాత పనులకు ప్రారంభోత్సవాలా..!?

- ఓట్ల కోసమే ఎన్నికల ముందు మరోసారి ప్రారంభోత్సవాలు
- అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్


మాట్లాడుతున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఉండవెల్లి, అక్టోబరు5 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సుడిగాలి పర్యటనకు వచ్చి అలంపూర్ నియోజకవర్గంలో చేస్తున్న పలు ప్రారంభోత్సవాలన్ని ఒకసారి ప్రారంభించినవేనని మరోసారి ఎన్నికల కోసం ఎంగిలి ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఏఐసిసి కార్యదర్శి, మాజీ అలంపూర్ ఎమ్మెల్యే డా.ఎస్ఎ సంపత్ కుమార్ ఆరోపించారు. ఈసందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ 2018లో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన100 పడకల ఆసుపత్రిని ప్రారంభించడానికి ఐదు సంవత్సరాలు పట్టింది. తన ప్రగతి భవన్ నిర్మాణానికి 600 కోట్లతో ఆరు నెలల్లో నిర్మించుకున్నాడు. ఆసుపత్రిలో స్టాఫ్‌కు సంబంధించిన ఏ ఒక్క నర్స్‌ను గాని, డాక్టర్‌ను గాని, స్వీపర్‌ను గాని అపాయింట్ చేయకుండా ఆసుపత్రిని ప్రారంభించడం సిగ్గుచే టని డాక్టర్‌గా ఉన్న ఎమ్మెల్యేకు తెలియదా, ప్రారంభం అనంతరం పేషంట్లకు ఏం సమాధానం చెప్తారని అన్నారు. గతంలో మీరు ఇచ్చిన అలంపూర్ బస్‌డిపో, ఫైర్ స్టేషన్, డిగ్రీ కాలేజీ ఎందుకు రాలేదు. తుమ్మిల్ల లిఫ్ట్ కింద వల్లూరు, జులకల్లు, మల్లమ్మకుంట రిజర్వాయర్లు ఎందుకు నిర్మించలేదు రైతులకు ఉపయోగపడే ఆర్డీఎస్ కెనాల్‌కు నీళ్లు ఎందుకు రావడం లేదు. వీటిపై దృష్టి సారించక ఓట్లకోసం ఎన్నికల ముందు చిల్లర వేషాలతో ఎంగిలి ప్రారంభోత్సవాలు మానుకోవాలని అన్నారు. అనంతరం అయిజలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం ఇంతకు ముందు స్థానిక ఛైర్మన్ చేయగా మరో మారు మంత్రి ప్రారంభించడం సిగ్గుచేటు, దౌర్భాగ్యమన్నారు. మిమ్మల్ని బొందపెట్టే సమయం ఇంకా రెండు నెలలు మాత్రమే మిగిలిందని, ప్రజల అభివృద్ధి సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ముందుకు వచ్చి యువతకు ఉద్యోగాలు, రైతులకు సబ్సిడిలు, సామాన్యులకు ఇందిరమ్మ ఇండ్లు, సోనియమ్మ చెప్పిన ఆరు గ్యారంటీలతో ప్రజల్లోకి వెళ్లి మరోసారి ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్‌విండో సూపర్ మార్కెట్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను ప్రారంభించిన మంత్రి


వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

**అయిజ, అక్టోబరు 05 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో రూ. 77 లక్షలతో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ. 3 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే విఎం అబ్రహాంతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఏ సింగిల్ విండో కార్యాలయంలో లేని విధంగా అయిజ సింగిల్ విండో కార్యాలయంలో సూపర్‌మార్కెట్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు నాణ్యమైన సరుకులు అతి తక్కువ ఖరీదుకు దొరికే అవకాశం ఉందని అన్నారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఇలాంటి వ్యాపార కార్యక్రమాలు చేపట్టడంతో సిబ్బందికి ఉపాధితో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ఐజ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అందుబాటులోకి తెచ్చామని అన్నారు. కార్యక్రమంలో విండో ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చిన్నదేవన్న, మాజీ లైబ్రరీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విండో డైరెక్టర్లు, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**చిన్నంబావి, అక్టోబరు 05 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గత 24 రోజుల నుండి అంగన్‌వాడి,ఆశా వర్కర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు టిపిసిసి సభ్యులు చింతల పల్లి జగదీశ్వర్‌రావు అనుచర వర్గం సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలను ప్రభుత్వం అనేక పనులను వారిచేత చేయిస్తూ వారికి గౌరవ వేతనం ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. నిరవధిక సమ్మె కొనసాగించడానికి ఆశ వర్కర్ల, అంగన్‌వాడీలకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా నేడు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ యాదవ్, చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ అధ్యక్షులు పుల్లారెడ్డి, పెద్ద మారూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ నరెందర్‌గౌడ్, పెద్దదగడ గ్రామ పార్టీ అధ్యక్షులు రాంసింగ్, బెక్కెం గ్రామ పార్టీ కాంగ్రెస్‌నాయకులు, డిఎన్‌రాము,గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు బాలగౌడ్, అమ్మాయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మోహన్‌రెడ్డి, వెల్లగొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకట్‌స్వామి, బ్రహ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండల కేంద్రం నుండి ముగ్గురు యువకులు కానిస్టేబుల్‌గా ఎంపిక

**వీపనగండ్ల, అక్టోబర్ 5,ప్రభాతవార్త:** వీపనగండ్ల గ్రామానికి చెందిన మేకల శ్రీమతి మేకల చెన్నయ్య వెంకటయ్య కుమారుడు శివ బుధవారం వెలువడిన టిఎస్ఎస్‌పి కానిస్టేబుల్ ఫలితాలలో సెలెక్ట్ కావడం జరిగింది.ఈ సందర్భంగా నేస్తం యూత్ కాలనీలోని సభ్యులు మేకల శివకు,తల్లిదండ్రులకు గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ వీపనగండ్ల మండల కేంద్రం నుండి ఆవుల శ్రీకాంత్, ప్రదీప్, శివ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం చాలా సంతోషమని వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిగుళ్లపల్లి రవికుమార్,డాక్టర్‌విష్ణు,బత్తులమల్లయ్య,రాజేష్ గౌడ్,రాచూరు తిరుపతయ్య,శివ ఆవుల బాలయ్య,వెంకటయ్య,నవీన్ పాల్గొన్నారు.

## జొన్నమొక్కే కాని మొక్కవోని ధైర్యం

**చిన్నంబావి, అక్టోబరు 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో పోతుగంటి కావలి బొజ్జన్న ఇంటిముందు జొన్నమొక్క దాదాపు 20 అడుగులకు పెరిగింది. గత రెండు సంవత్సరాలుగా ఒకేమొక్క అయినప్పటికి, రెండుసార్లు చిగురిస్తూ సుమారు పది కంకులను కాపు రూపంలో అందించింది. తన ఇంటిముందు పెరిగిన జొన్న మొక్కను బొజ్జన్నను నిత్యం గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఏదేమైనా జొన్నకు కావలి కాస్తుండడంతో బొజ్జన్నకు కావలి బొజ్జన్న అనే పేరు వచ్చిందని భావిస్తున్నారు. జొన్న మొక్కతో బొజ్జన్నకు అవినాభావ సంబంధం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**ఉండవెల్లి, అక్టోబరు 05 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రైవేట్ అండ్ పబ్లిక్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు రంగంలోని ఆటో, ట్రాలీ, జీపు, కారు, టాక్సీ, ట్రాక్టర్, డిసిఎం, లారీ తదితర వాహనాల డ్రైవర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, మోటారు వాహన చట్టం 2019ని సవరించాలని, అడ్డాలకు స్థలాలు కేటాయించాలని పెరిగిన పెనాల్టీలను తగ్గించాలని, 10 లక్షల రూపాయల ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని తదితర డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 6వతేదీ నేడు ఉదయం 11 గం.లకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ. వెంకటస్వామి, ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు వాహనాల డ్రైవర్లందరు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, వెంకటస్వామి పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**చిన్నంబావి, అక్టోబరు 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పలు కుటుంబాలన పరామర్శించారు. గురువారం తన స్వగ్రామమైన పెద్ద దగడలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. వడ్లశ్రీను గతకొద్ది రోజులక్రితం హార్ట్ ఎటాక్‌తో మరణించారు. వారి కుటుంబాన్ని, కనమోని శివమ్మ కుటుంబాన్ని చేటమోని రాజు కుమారుడు గతకొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని, గూని సవారి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మొక్కలపల్లి బొక్కలమ్మ, కనమోని శాంతమ్మ కుటుంబాన్ని ఇటీవల ప్రమాదంలో గాయపడిన బండి కురుమయ్య, అశోక్‌ను పరామర్శించి వారికి మనోధైర్యంకల్పించారు.కార్యక్రమంలో పెద్దదగడ గ్రామసర్పంచ్ సురెందర్‌సింగ్, ఎంపిటిసి పుష్పవతి, చిన్నంబావి మండల, గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు,మండలంలోని ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

